విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, మే 2025

కిసాన్ డ్రోన్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-శింగనమల: మండలంలోని రైతులు కిసాన్ డ్రోన్ పథకం కింద ప్రభుత్వం 80 శాతంరాయితీతో రైతు సంఘాలకి డ్రోన్ అందచే యనుందని ఈడ్రోన్ పూర్తి ధర రూ.10లక్షలు కావలసినవారు దరఖా స్తు చేసుకోవాలని ఎంఏవో రైతులకు సూచించారు. ఆయన విలేకరుల తో మాట్లాడుతూ గ్రామాలలో5 లేదా 6మంది రైతులు ఒక సంఘంగా ఏర్పడాలని, సంఘంలోని ఒక సభ్యుడు డ్రోన్ పైలట్‌గా ఉంటారని, సంఘం తరుపున రూ.5లక్షలు బ్యాంకు లోన్ తీసుకోవా లన్నారు. లోన్ ద్వారా పొందిన 5లక్షలు సంఘం సభ్యులు రూ.5 లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలు చెల్లించి డ్రోన్ తీసుకోవాలన్నారు. అనంతరం నెలలోపల సబ్సిడీ 80 శాతం బ్యాంకు అకౌంట్లో జమ చేయబడు తుందని తెలిపారు. డ్రోన్ బ్యాటరీల సహాయంతో పనిచేస్తుం దని,డ్రోన్ పైలట్‌గా ఉండదలచిన వ్యక్తి ఇంటర్మీడియట్ లేదాడిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. డ్రోన్ పైలట్ వ్యక్తికి 10రోజుల శిక్షణ ఇస్తారని, కిసాన్ డ్రోన్ పొందిన సంఘం, బాడుగకి డ్రోన్ ద్వారా వివిధ పంటలకు పురుగు మందులు పిచికారీ చేయవచ్చన్నారు. డ్రోన్ ట్యాంక్ కెపాసిటీ 10-12 లీటర్లు ఉంటుందని ఆసక్తిగల రైతులు కిసాన్ డ్రోన్ పూర్తి వివరాల కొరకు రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బంది ని సంప్రదించాలన్నారు.

పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలోని పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వికలాంగులకు, వృద్ధులకు కలిసి ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ రూ.4 వేలు తీసుకుంటున్న అవ్వ-తాతల కళ్ళల్లో ఆనందం కనబడుతోంది. దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా చూస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ పని ముట్లు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: నేడు ఉదయం 10గంటలకు మండలం లోని మండల పరిషత్ సమావేశ భవనంలో తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానునట్లు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా గురువారం పేర్కొన్నారు. యాడికి, పెద్దవడుగూరు మండలాలకు చెందిన రైతుల కు రాయితీ ద్వారా అందించే వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని మండలాలలోని రైతులందరూ హాజరు కావాలని కోరారు.

చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో మైత్రేయ ఎలక్ట్రికల్ షాప్, పాత బస్టాండ్ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద మైత్రేయ ఎలక్ట్రికల్స్ షాప్ యజమాని వెన్నపూస మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ కూలర్ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ మైత్రేయ ఎలక్ట్రికల్ షాప్ యజమాని వెన్నపూస మల్లికార్జున రెడ్డి దాదాపు రెండు లక్షల విలువచేసే మినరల్ వాటర్ కూలర్‌లను ఏర్పాటు చేసి ప్రతిరోజు వెయ్యి రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు త్రాగు నీరు అందచేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ కస్టమర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలు అగ్రిగోల్డ్ కస్టమర్, ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగాయి. అగ్రిగోల్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కేక్‌ను జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి కేక్ కట్ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పాళ్ళ నాగేశ్వరరావు జన్మ దినోత్స వాన్ని అగ్రిగోల్డ్ కస్టమర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగడం ఆనంద దాయక మని ముప్పాళ్ళ శ్రమ జీవుల దినోత్సవం రోజు జన్మించి వారి హక్కుల కోసం ముఖ్యంగా దినదినం రూపాయి రూపాయి కూడా బెట్టుకొని ఎవ్వరో మాయ మాటలు నమ్మి అగ్రిగోల్డ్ సంస్థలో పెట్టి మోసపో యిన కటిక పేదల సొమ్ము రాబట్టుకొనుటకై పట్టువదల కుండ విజయ కేతనం ఎగుర వేసిన ముప్పాళ్ళ మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని నారాయణస్వామి కొనియాడారు. ఈ జన్మదినోత్సవ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సహాయ కార్యదర్శి అల్లీపీరా, అగ్రిగోల్డ్ కస్టమర్ వెల్ ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కుళ్లాయప్ప, కార్యదర్శి ఎల్.ధనుంజయ, వెంకటేష్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దోచుకొన్న సంపదను కార్మికులకు పంచాలి

కార్మికుల పట్ల బీజేపీ ప్రభుత్వం నిర్లక్షం

విశాలాంధ్ర - జేఎన్టీయూ : కార్మికుల పట్ల బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరిని అనుసరిస్తూ ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఘనంగా 139వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సి.లింగమయ్య, బి.రమణ నగర సహాయ కార్యదర్శి కె.అల్లిపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మహిళా సమాఖ్య నాయకులు వరలక్ష్మి,జయలక్ష్మి,ఖుర్సిదా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామయ్య, చిత్రాచేడు రామాంజినేయులు, ఎలుట్ల నారాయణస్వామి, నగర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రజాక్, సుంద రాజ్ ,శ్రీనివాసులు, మున్నా ,రాజు, ఖాజా, ఆచారి సీపీ నారాయణ నాగప్ప,ఖాజామొహిద్దీన్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మంజు నాని ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వాడవాడలా రెపరెపలాడిన ఏఐటీయూసీ ఎర్రజెండా

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుంతకల్లు : దేశంలో బిజెపి పాలనలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలతో నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వ సంకెళ్లు వేసేందుకు ప్రయత్నిస్తు న్నారని దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై బిజెపి ప్రభుత్వము నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని లేబర్ కోడును రద్దు చేయాలని కార్మికులందరూ కలిసిక ట్టుగా రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. గురువారం 139వ మే డే కార్మిక రోజుని ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు తలారి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథు లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజ వర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, 26వ వార్డు సీపీఐ కౌన్సిలర్ బోయ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత గుంతకల్లు హమాలి కార్యాలయం ఆధ్వర్యంలో ఏఐటియుసి పథకాన్ని ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ చేతుల మీదుగా సిపిఐ కార్యాలయం ముందట ఏఐటీయూసీ పతాక ఆవిష్కరించారు. పట్టణంలోని పాత గుంతకల్లు హమాలి కార్యాలయం మిల్లు హమాలి కార్యలయం ,హమాలి కాలనీలో, మున్సిపల్ కార్యాలయం ,బీటి పక్కిరప్ప కాలనీ, ఏఐటియుసి కాలనీ ,జిన్నింగ్ హమాలి, ఎస్టేట్ కార్మికుల వైటి చెరువు అమాలి కార్యాలయం ఆర్టీసీ

బస్టాండ్ ఆర్టీసీ డిపో దగ్గర హనుమాన్ సర్కిల్ రైల్వే స్టేషన్ దగ్గర తదితరి సంఘాలలో ఆధ్వర్యంలో ఏఐటి యుసి పథకాన్ని నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షులు మల్లయ్య ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, ఆటో యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు ,వెంకట నాయక్, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి శివ, రమేష్, డైమండ్బూర్, ఫక్రుద్దీన్, నాగార్జున, నాగన్న, రమేషు, రామాంజనేయులు, చిదాంబరం,లింగ, శంకరప్ప ,దౌలా, ఉమర్ భాష, నందు,మున్సిపాల్ కొండయ్య, నరసయ్య,దాస్ ట్రాన్స్పోర్ట్ హమాలీలు గురుస్వామి, కోదండ, చెన్నకేశవులు ,మునుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

136 అడుగుల జెండాతో ర్యాలీ ......

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : మేడే సందర్భంగా గురువారం ఏఐటియుసి ఆధ్వర్యంలో అనంత నగరంలో వాడ వాడన మేడే జెండా రెప రెప లాడింది. ముందుగా మెడికల్, మున్సిపల్,రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ల వద్ద ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, లారీ డ్రైవర్స్ యూనియన్ వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయ ణస్వామి, పాతూరు టౌన్ హమాలీ యూనియన్, మెడికల్ కాలేజీ వద్ద ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,కొ త్తూరు హమాలీ యూనియన్ వద్ద ఏఐటీయుసి జిల్లా కార్యని ర్వాహక అధ్యక్షులు కృష్ణుడు,ఆర్టీసీ పోర్టర్స్ వద్ద జిల్లా సహాయ కార్యదర్శి రాజు,దీనితో పాటు నగరంలో అన్ని యూనియన్లు,స్టాండ్ల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం అనంతపురము మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభ మైన ర్యాలీనీ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి ప్రారంబించారు.కృష్ణకళామందిర్ వరకూ 136 అడుగుల ఏఐటీయుసి జెండాతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీ అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ కార్మి కుల ప్రాణ త్యాగాలతో సాధించిన విజయాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్మికులు పోరాడి...ఏన్నో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. 8గంటల పని విధానానికి స్వస్తి చెబుతూ 12 గంటల పని విధానాన్ని కేంద్రం తీసుకొస్తే తిప్పికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,మధ్యాహ్న భోజన పథకం జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా,ఎలక్ట్రిసిటీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇబ్రహీం,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు రమేష్,నాయకులు కృష్ణానాయక్,శి వకృష్ణ, వేణుగోపాల్, దుర్గాప్రసాద్, అక్బర్, నారాయణ, వెంకటేష్, మురళి, రాము, రాంబాబు, భార్గవి, నల్లమ్మ, దేవమ్మ,నాగేంద్ర బాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పామిడి : ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే' ను పామిడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సీపీఎం నాయకులు, కార్మికులు జెండాలను ఆవిష్కరించి, వేడుకలు జరుపుకొన్నారు. పామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 45 మంది పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఎంపీడీవో తేజోత్స్న, ఈవో గోపాల్ చేతుల మీదుగా బట్టలు జనసేనా సీనియర్ నాయకులు పూల రమణ, జీవన్, పవన్, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు రహీం, సిపిఐ పార్టీ నాయకుల సూర్య నారా యణ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : అనంతపురం రూరల్ మండలం లోని ఇటికలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నకుంట గ్రామము లో జరుగుతున్నఉపాధి పనిచేసేచోట ఉపాధి కూలీలతో కలసి మే డే వేడుకలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ నాయకులు చిత్ర నరేంద్ర, గంగయ్య, భాస్కర్ రెడ్డి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కార్మిక శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు పి.నారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా లారీ డ్రైవర్లు మరియు క్లీనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏఐటియుసి జెండా ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు నిత్యము పోరాడే స్థాయికి పాల కులు తీసుకొచ్చారని కార్మికుల సంక్షేమం కోసం ఎఐటి యుసి ముందుండి పోరాడేందుకు సిద్ధంగా వుంటుందని ఆయన హామి ఇచ్చారు. జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్య దర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల దోపిడీకి వ్యతిరే కంగానూ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికులు ముందుండాలన్నారు. ఎఐటయుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం అంటూనే కూటమి ప్రభు త్వం కష్టజీవులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి. కృష్ణుడు, నగర ఏఐటియుసి నాయకులు దుర్గా ప్రసాద్, రాజు,మురళి, రవితేజ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి (పెద్దవడుగూరు) : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పండుగను 139సంవత్స రాలు పూర్తీ చేసుకున్న సందర్భంగా గురువారం సీపీఐ పెద్ద వడుగూరు మండల సమితి అద్వర్యంలో సీపీఐ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సిపిఐ సీనియర్ నాయ కులు నారాయణ చేతుల మీదుగా జెండాను ఆవిష్క రించారు. సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకట రాముడు యాదవ్, లింగన్న పోలా రంగస్వామి, అదినారా యణ, నాగేంద్ర, సుధాకర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలోని సిపిఐ ఆధ్వర్యం లో 139వ మే డే సందర్భంగా సీపీఐ జెండా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాకే.గంగాధర్, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, నారాయణప్ప ,అల్తాఫ్ ,మదారివి, సుందరమ్మ, శంకర్, సూరి, చలపతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల : మండలంలోని రామాలయం దగ్గర 139వ మేడే వేడుకలు సీపీఐ మండల కార్యదర్శి మధుయాదవ్ అధ్యక్షతన ఘనంగా గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్, సీపీఐమండల సహయ కార్యదర్శి చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయ న్న, చంద్రశేఖర్ ,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘంమండలఅధ్యక్ష కార్యదర్శులు, మునిస్వామి,ఓబుల పతి, నారప్ప, రామాంజనేయులు, మధు రెడ్డి, దస్తగిరి, రూప్లానాయక్, చెన్నప్ప,అజయ్, తాతయ్య,సాలన్న,అదెన్న,శ్రీనివాసులు,మసూద్ వలి, ఈశ్వ రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.పెద్దయ్య ఆధ్వర్యంలో గురువారం 139వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు, రాజు డిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, వృత్తి దారుల సంఘం మండల అధ్య క్షులు, ఓబుళపతి,బాలు, ఏఐవైఎఫ్ మండలఅధ్యక్షులు. శివ, సూరి,శేషు,లక్ష్మీనారాయణ, బాలరంగప్ప,నారాయణ, బాలేఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల కేంద్రంలోని మైన్ సర్కిల్లో గురువారం సీపీఐ 139వ మేడే వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, మండల సమైక్య నాయకురాలు సరస్వతి ,ఆటో యూనియన్ శ్రీకాంత్, సిపిఐ మండల నాయకులు ఓబులేసు, గోవిందు, కార్మికులు తులసినాయక్ నాగరాజు నాయక్, ముత్యాలు, గోపాల్ నాయక్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అనంతపురం : చాకలి ఐలమ్మ కాలనీలో మే డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి.లింగమయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, చాకలి ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు, నగర అధ్యక్షులు టిసి భూషణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్న నారాయణ స్వామి, బికేస్ ఉపసర్పంచ్ సివి లలిత ఐలమ్మ కాలనీ సహాయకార్యదర్శి సంజీవులు, శ్రీన, లక్ష్మీనారాయణ, మారుతి, సురేష్, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గుత్తి : పట్టణం టమోటా మార్కెట్లో గురువారం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ హమలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం గుత్తి అంబేద్కర్ కూడలి వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆటో వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో హమాలి యూనియన్ నాయకు లు మల్లికార్జున ఆటో వర్కర్స్ నాయకులు ఆర్.బి రామంజ నేయులు అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ నియోజకవర్గం రమేష్ బాబు మండల సాయ కార్యదర్శులు మధుసూదన్ రావు నరసింహయ్య మహిళా నాయకురాలు మహ్మదా మా బి మరి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రజాక్, సూరి, మహమ్మద్ ఎ,నాగార్జున ,బళ్లారి బాషా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: అనంతపురం నగరంలో కల్పనాజోషి కాలానిలో ఘనంగా 139వ మేడే వేడుకలు ఘనంగా జరిగాయి జరిగాయి. కార్యక్రమానికి సిపిఐ శాఖ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్య దర్శి కుల్లాయిస్వామి విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి ,ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్,శాఖ సహాయ కార్యదర్శిలు రమణ, రేష్మ ,నాయకులు జయమ్మ ,ఆనందు, శంకరమ్మ, లక్ష్మీదేవి ,అచ్చమ్మ,శ్యామల నీలావతి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కణేకల్లు : గురువారం సిపిఐ నాయకులు కార్మికుల దినోత్సవాన్ని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గౌస్ పీర్ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్ పీర్, ముల్లా సర్మస్ వలి,బషీర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం ఆగదు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మా పోరాటం ఆగదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డిలో రూరల్ సీపీఐ నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల్లో ప్రా ణాలు అర్పించిన వారికి నివాళులర్పించారు. అనంతపు రం రూరల్ మండలం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కృష్ణం రెడ్డి పల్లి సిపిఐ రాప్తాడు నియోజవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, హాజరైనార ఐజి నగర్ నందు మండల కార్యదర్శి రమేష్ జెండా ఆవిష్కరించారు. ఆకుతోటపల్లి గిరిజన రాష్ట్ర నాయకుడు రామాంజ నేయులు, కేకే కాలనీ నందు గొర్రెల మేకలు రాష్ట్ర నాయ కుడు పోతయ్య, ధర్మ బిక్షం కాలనీ రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్స, దాశివణ కాలనీ నియోజ వర్గ కార్యవర్గ సభ్యుడుజి దుర్గాప్రసాద్రా, వి.నారాయణ రెడ్డి కాలనీ వాసులు వెంకటరాముడు, పూలకుంట గ్రామంలో శ్రీరామ్ రెడ్డిలు ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: 139వ మే డే వేడుకలు గురువారం బుక్క రాయ సముద్రంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మేడే వేడుకలను పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఈ దేశంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు కొన్ని సందర్భాల్లో నష్టపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి ఎన్ , బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మల్లి స్వామి, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ ,మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, చిన్న తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, మే 2025

బీజేపీ తీర్థం పుచ్చుకున్న

వైసీపీ సీనియర్ నేతలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 10వ వార్డుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వడ్డే శీన్, బోయ నరసింహులు, తమ మిత్రబృందంతో కలిసి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ప్రజలకు అనేక అభివృద్ధి పథకాలను అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో డయాలసిస్ సెంటర్ స్థాపన, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.3 కోట్ల ప్రత్యేక నిధుల సమీకరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రత్యక్ష లాభాలను అందిస్తున్నారని వివరించారు. ఇక గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అవడం జరిగింది, కానీ ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థను స్థిరపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని హరీష్ బాబు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అమూల్యమైందని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వ్యవహారి శైలిపై హరీష్ బాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ధర్మవ రంను అభివృద్ధి చేయలేని నాయకులను ప్రజలు తిరస్కరించారు అని తెలిపారు.అయినప్పటికీ తాను ఎమ్మెల్యే అని చెప్పుకోవడం ప్రజాస్వామ్యంపై అవమానంగా ఉంది అని మండిపడ్డారు. కేతిరెడ్డి రాజకీయాలలో కొనసాగేందుకు అర్హత లేని వ్యక్తివి అంటూ మండిపడ్డారు. సోషల్ మీడియాలో తాను ఎమ్మెల్యే అనిపించుకోవడం దురుద్దేశపూరితమని, ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచూపు నారప్ప, భక్తవత్సల నాయుడు, బోయ లింగమయ్య బ్రదర్స్, మహిళా నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, మహాలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలుకు తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. నాలుగవ తేదీన ధ్వజారోహణం, ఐదవ తేదీన సూర్యప్రభ వాహనం, ఐదవ తేదీన చంద్రప్రభ వాహనం, ఆరవ తేదీన సర్వభూపాల వాహనం, ఆరవ తేదీన సింహ వాహనం, ఏడవ తేదీన కల్పవృక్ష వాహనం, హనుమద్వాహనం, 8వ తేదీ నా పల్లకి ఉత్సవం, కళ్యాణోత్సవం, 9వ తేదీన గరుడ ఉత్సవం, శేష వాహనం, గజ వాహనం, పదవ తేదీన మడుగుతేరు (రథోత్సవం), బ్రహ్మరథోత్సవం, గజవాహనం, 11వ తేదీన అశ్వ వాహనం, 12వ తేదీన వసంతోత్సవం, చక్రస్నానం, హంస వాహనం, 13వ తేదీన దేవతా ఉద్వాసన 14వ తేదీన పుష్పయాగం ఏకాంత సేవ అను కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా విరాళాలు అందించిన వారందరికీ కూడా వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుట్టపర్తి : పేదల ముఖాల్లో చిరునవ్వులు ఆనందం చూడాలన్నదే ముఖ్య మంత్రి ఆశయమని శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్జిఐ వీధిలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 2000 నుంచి 3000 పింఛను పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. కోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి నాలుగు వేలు పింఛను పెంచి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రతినెల 1వతేదీన వృద్దులు, వితంతువులు, వికలాంగులకు, మంచానపడ్డ రోగులకు ఒక పండగ లాంటిది అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిత్రావతి నది సుంద్రీకరణ పనులను పరిశీలించారు. నది పరివాహక ప్రాంతంలో ఎక్కడ పారిశుద్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాదను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, కాకినాడకు చెందిన ఆర్కిటిక్ ఇంజనీరు గణేష్, టూరిజం శాఖ అధికారి నరసయ్య, పుట్టపర్తి తహసిల్దారు కళ్యాణ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అర్హులందరికీ పెన్షన్ పంపిణీ చేయడమే మా లక్ష్యం అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం తెల్లవారుజామున నుండే పింఛన్లను పురపాలక అధికారులు, సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమిషనర్ పట్టణంలోని పలుచోట్ల పెన్షన్ పంపిణీలపై ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనంతరం కొంతమందికి నేరుగా మున్సిపల్ కమిషనరే పెన్షన్ పంపిణీ చేశామన్నారు. పట్టణంలో మొత్తం 18,001 మందికి పెన్షన్ గాను 17,000 మందికి పెన్షన్లు పంపిణీ మా సిబ్బంది చేయడం జరిగిందన్నారు. పెన్షన్ యొక్క పలు రకాలలో 4000, 6000, 15000, 10000 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. మొత్తం మీద 94.5 శాతము పెన్షన్ పంపిణీ నమోదు అయినట్టు వారు తెలిపారు. మరో రెండు రోజుల్లో పెన్షన్ తీసుకొని వారికి నేరుగా ఇంటి దగ్గరికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలో ఈనెల మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు బాలికలకు చేరుకుటకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు, మూడవ తరగతిలో 40అడ్మిషన్లు నాలుగో తరగతిలో 32 5వ తరగతిలో 31ఆరవ తరగతిలో 21 ఏడవ తరగతిలో 01,ఎనిమిదవ తరగతిలో 12 9వ తరగతిలో రెండు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు ఎస్టీ విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు రెండవ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రవేశ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 889782 05 65 నంబర్ కు సంప్రదించాలన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని జానకంపల్లి గ్రామంలో గురువారం చెట్ల కింద సేద తీరుతున్న వృద్ధులను ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వృద్ధులు చెట్టు కింద కూర్చొని మాట్లాడుతుండగా బుక్కపట్నం గ్రామానికి చెందిన శ్రీరామ్ రెడ్డి బుక్కపట్నం నుంచి పుట్టపర్తికి ద్విచక్ర వాహనంలో వెళ్తు అతివేగము అజాగ్రత్తతో ఇద్దరు వృద్ధులను ఢీకొట్టగా పోతన్న 80 అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడ్డ పెద్దన్నను 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం పుట్టపర్తి సూపర్ హాస్పిటల్ తరలించి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

నూతన సీనియర్ సివిల్ జడ్జిగా టీ.వెంకటేశ్వర్లు.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నూతన సీనియర్ సివిల్ జడ్జిగా డి.వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరు రేపల్లె నుండి బదిలీగా ధర్మారం కోర్టుకు రావడం జరిగింది. గతంలో ఉన్న జడ్జి గీతావని నెల్లూరు జిల్లా కావలి కోర్టుకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కక్షిదారులకు, న్యాయ వాదులకు, పోలీసులకు చట్టపరంగా, న్యాయపరంగా, న్యాయమందిస్తామని తెలిపారు. తదుపరి న్యాయవాదులు, బార్ అసోసియేషన్ కమిటీ, కోర్టు సిబ్బంది నూతన జడ్జికి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు ధ్యాన యోగ అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం:గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులకు ధ్యాన యోగా ఎంతో అవసరమని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలులో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు ధ్యాన యోగపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ వివరించారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలోవిద్యార్థులకు కావలసిన అన్ని అంశాలపై ఈ శిక్షణా శిబిరాలు ఉంటాయని తెలిపారు. 33 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

పటణాభివృద్ధికి ప్రణాళికతో ముందుకెళతాం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణ అభివృద్ధికి ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళతామని, అన్ని సమస్యలు పరిష్కరించే దిశలో తాము కృషి చేస్తామని చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కౌన్సిల్లో పట్టణంలోని నీటి కొరత, వీధి దీపాలు, రోడ్లు తదితర విషయాలను కౌన్సిలర్లు చైర్మన్‌కు వివరించారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు 117 కోట్లతో ముందుకు వెళుతున్నట్లు వారు తెలిపారు. తొలుత పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు వొడ్డిన వారికి రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ అధికారులు అజెండాను చదివి వినిపించారు. కొంతమంది కౌన్సిలర్లు మాట్లాడుతూ ఈ కౌన్సిల్ సమావేశం సమాచారాన్ని ముందు రోజు ఇచ్చి అజెండా కాగితాలను చేతికి ఇస్తున్నారని దీనివల్ల ఏమీ మాట్లాడలేకపోతున్నామని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. తదుపరి కమిషనర్ పట్టణ సమస్యలకు వివరణ ఇవ్వడంతో పాటు శివారు కాలనీలో మూడు కోట్లతో సీసీ రోడ్లు కాలువలు నిర్మించబోతున్నామని తెలిపారు. ఒకే వార్డుకు కాకుండా అన్ని వార్డులకు నిధులను విడుదల చేయాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. తదుపరి కోటి రూపాయలకు సంబంధించిన టేబుల్ అజెండా పత్రాలను కౌన్సిలర్లకు ఇవ్వకుండా కౌన్సిల్ సమావేశం ముగిశాక కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు రాసుకోవడం సరికాదని, మున్సిపల్ చైర్ పర్సన్ కాచెర్ల లక్ష్మితో పాటు కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి ,మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తం రెడ్డి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తదుపరి కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మల్లేనిపల్లి వద్ద హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి 80 లక్షల కేటాయించారని స్మశానికే వెళ్లేందుకు రోడ్డు నిర్మించాలని తెలిపారు. అదేవిధంగా ఎల్సికేపురం జగనన్న కాలనీ కేతిరెడ్డి కాలనీ ప్రజలు ఎవరైనా చనిపోతే మల్లేనిపల్లి స్మశాన వాటికకు తీసుకొని రావాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎల్సికే పురములో ఏదైనా రిజర్వుడు స్థలాలను కేటాయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ శంషాద్ బేగం, జయరాం రెడ్డి, కౌన్సిలర్లు, పురపాలక విభాగంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమజీవుల శ్వేదమే దేశానికి నిజమైన సంపద

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నాయకులు ఏర్పాటు చేసిన మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మే డే ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఒకే గొంతుకతో తమ హక్కుల కోసం పోరాడే వేదిక ఇదే అన్నారు. 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన హేమార్కెట్ సంఘటనను గుర్తుచేస్తుంద న్నారు.ఇక్కడ కార్మికులు 8గంటల పని కోసం,కార్మిక హక్కుల కోసం, సరైన వేతనం, మెరుగైన పని పరిస్థితులు, సామాజిక న్యాయం కోసం పోరాడినట్లు తెలిపారు. మే డే అనేది కేవలం సెలవు రోజు మాత్రమే కాదని, కార్మికుల సామాజిక, ఆర్థిక హక్కుల కోసం నిరంతరం కృషి చేయడానికి ఒక పిలుపు అన్నారు. మునిసిపాలిటీలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న 11మంది కార్మికులు పదవి విరమణ చేశారని, వీరి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, చాలీచాలని

జీతంతో జీవనం గడుపుతున్నామని సొంత ఇంటి కల నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేని కోరగా 30 రోజుల్లో ప్రతి ఇల్లు లేని ప్రతి కార్మికునికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ఒక కాలనీ ఏర్పాటు చేస్తానని వీరికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి పట్టణ కార్యదర్శి డైమండ్ ఇర్ఫాన్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు నాగరాజు సూరి, బాబు నాయక్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మేడే నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు జండా ఆవిష్కరణ చేసి అనంతరం సర్కిల్ తెలుగుతల్లి, అంబేద్కర్ సర్కిల్ ,దర్గా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిద్దాం 2025 మే 1న జరిగే 139వ "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం" మేడే సందర్భంగా కార్మిక, ఉద్యోగ, పోరాడే ప్రజలందరికీ ఏఐటీయూసీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. మేడేను ఒక పండుగలాగా కాకుండా దీక్షా దినంగా జరపాలని, మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల, కార్పొరేట్-మతోన్మాదుల దోపిడీ, దాడులు, అణచివేతలు, వివక్షలకు

వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి, వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఏఐటీయూసీ పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు,ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్, ఏఐటీయూసీ మండల నాయకులు క్రిష్టప్ప,మల్లికార్జున ,వెంకటరాముడు ,నరసింహులు, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు కరణ్ మనీ మున్సిపల్ వర్కర్స్,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కదిరి: శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రత్యేక మేడే అని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. కదిరి పట్టణంలో ఏపీ బర్డన్ కాలనీలో 139వ మే డే జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒకేరోజు కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే అది మేడే అన్నారు. 12 గంటల పని దినాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని దినాన్ని కల్పించాలనే నినాదంతో పుట్టిందే ఎర్ర జెండాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, గుడాల గౌంది రమణ, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్, సిపిఐ పట్టణ కార్యదర్శి తెలియక ఆదెప్ప ముబారక్ శ్రీనివాసులు రామాంజ నేయులు విమల అబ్బాయి దేవి కళావతి కవితా పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనగానపల్లి: మండల కేంద్రంలో 4రోడ్ల కూడలి నందు 103 మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్ల మహదేవ్ జిల్లా ఉపాధ్యక్షులు రైతు సంఘం వడ్ల గోవిందు రైతు సంఘం జిల్లా కౌన్సిల్ మెంబర్ బద్దలాపురం రామాంజనేయులు, కనగానపల్లి మండల రైతు సంఘం గౌరవ అధ్యక్షులు బద్దలాపురం బడ మాదన్న, మండల సిపిఐ కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-తలుపుల: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తలుపుల మండల కేంద్రంలో స్థానిక ఆటో స్టాండ్ వద్ద 103వ మేడే కార్యక్రమం స్థానిక సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అంజన్ బాబు సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ భాషా ఆటో యూనియన్ నాయకుల ఖాదర్ బాషా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని మండల సిపిఐ,సిపిఎం, ఏఐటియుసి,రైతు సంఘం తదితర వామపక్ష నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ, సూర్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, గంగులప్ప, ఆదిలక్ష్మమ్మ, గంగిరెడ్డి, సోమిరెడ్డి, నాగరాజు, గంగిశెట్టి, బీబీ,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-ఓడిసి రూరల్: సుందరయ్య కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ఎర్ర జెండాను ఎగురవేసి ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చలపతి, శ్రీనివాసులు,సుధాకర్ , రత్న బాయ్, రామచంద్ర, రవి, గంగులప్ప,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బత్తలపల్లి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని హమాలీ యూనియన్ ప్రాంగణం కార్మికోత్సవంతో నిండిపోయింది. ఏఐటయుసి, సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్. కుళ్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గోగుల సన్న పెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎం.రామాంజనేయులు, సాకే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడే కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలస్వామి ,ఏఐటీయూసీ నాయకులు చాంద్ బాషా రాజగోపాల్ చేనేత చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, గంగరాజు శ్రీకాంత్, ఇన్షాద్ నాయకులు బాబ్జాన్ ,మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యురాలు అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలో ప్రపంచ కార్మిక మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి వెంకటేష్, సురేష్, ఏఐటీయూసీ మండల పవర్లూమ్ కార్మికులు రామకృష్ణ, మహేష్, బాబు, మనోహర, శ్రీనివాసులు, శివ శంకర, సుకన్య, బూదిలి కమల్ భాష, మదన్ మోహన్, రామంజి, హరీష్, మంజునాథ్, మేస్త్రి సీన తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మేడే సందర్భంగా గురువారం మండల కేంద్రమైన ముదిగుబ్బలో సిపిఐ నాయకులు ప్రపంచ కార్మికుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సొసైటీ బ్యాంకు సమీపంలో ఏర్పాటుచేసిన పార్టీ స్థూపం వద్ద సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్యతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలో సిపిఐ సమితి నాయకులు మండల కార్యదర్శి నారాయణస్వామి, కార్యవర్గ సభ్యులు ఉప్పు పకీరప్ప, శివన్న, గంగులమ్మ, వెంకటస్వామి, ప్రభావతమ్మ, నాగరత్నమ్మ, నరేష్, అంజనప్ప, కిరణ్, రంగయ్య, గంగాద్రి, శ్రీనివాస్ ఆచారి, భజ శ్రీ శ్రీనివాసులు వ్యవసాయ కార్మికులు, ఆటో కార్మికులు కార్మిక ఆనంద ఉత్సాహంతో జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచిపెట్టి మేడే జరుపుకున్నారు.



విశాలాంధ్ర-నల్లమాడ:మండలం కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో గురువారం సీపీఐ మండలం కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో 139,వ ప్రపంచ దినోత్స మేడే కార్యక్రమం నిర్వహించారు. మొదట సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జెండావిష్కణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గంగాధర్, రామాంజి, రాజు, రమణమ్మ, నారాయణ స్వామి, చెన్నయ్య, కేశప్ప,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మడకశిర : కార్మికుల నిరంతర శ్రమతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర తెలిపారు.గురువారం స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో మేడేను పురస్కరించుకొని సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సన్న అంజప్ప, రామాంజప్ప, రత్నమ్మ, గాయత్రి, ఈశ్వరమ్మ, మారుతీ,రామాంజనేయులు,మద్దిలేటప్ప,గంగమ్మ,భారతి, అంజినమ్మ,శాంతమ్మ,అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి: మేడే కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం సిపిఐ కార్యాలయం జండా ఎగరవేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ కుమార్ అలాగే ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ అనంతపురం జిల్లా కోశాధికారి దస్తగిరి ,పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి రవి అన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని నీలం రాజశేఖర్రెడ్డి నగర్ లో సిపిఐ, ఏఐటియుసీ, అంగన్వాడి కార్యకర్తలు ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి ఏఐటియుసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివప్ప, నాయకులు గౌతమకుమార్, మారయ్య, గంగన్న, జగదీష్, సిద్దప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరం: ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ (మేడే)కార్యక్రమం ధర్మవరంలో కదిరి గేట్ నందు నేతన్న విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరణను ముఖ్య అతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు,ప్లంబర్ అండ్ ఎలక్ట్రీషన్స్ అసోషియన్ అధ్యక్షులు, గోవిందరాజులు,కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజనే యులు,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - తాడుమర్రి: మండల కేంద్రంలో మే డే రోజున జెండా ఆవిష్కరణ వైభవంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాబా కార్మికులు మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులు అందరూ కలిసికట్టుగా శ్రీ సత్య సాయిబాబా పంపు హౌస్ దగ్గర జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఐఎఫ్టియు, కొండపాక పెద్ద ఓబులేసు తాడిమర్రి మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి కే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 02, మే 2025

ప్రపంచ కార్మికులారా ఏకంకండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ధర్మవరం పట్టణంలో ప్రధాన రహదారుల ద్వారా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ ను"ప్రపంచ కార్మిక దినోత్సవంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ర్యాలీ అనంతరం ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ,సిఐటియు జెండా ఆవిష్కరించారు. జేవీ రమణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జయ చంద్ర రెడ్డి , జె వి వి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు , రైతు సంఘం నాయకులు పెద్దన్న, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ హెచ్ భాష ,సి ఐటియు నాయకులు అయుబ్ ఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి చంద్రకళ,మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఏం బాబు, ముకుంద, బొగ్గు నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొని వస్తున్నదని, కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదిస్తున్నదని మండిపడ్డారు. ఈ చట్టాల వలన కార్మికుల హక్కులు కాలరాస్తున్నరని ,కనీస వేతన చట్టం అమలయ్యే పరిస్థితి ఉండదని, ఎనిమిది గంటల పని దినం ఉండదని ,కార్మిక సమస్యల కోసం నిరంతర పోరాటాలు కొనసాగించాలని తెలిపారు. మే 20 తారీకున కార్మిక హక్కుల కోసం 4లేబర్ చట్టాలు రద్దు కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, హైదర్ వలీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీ ఓబులేసు, చెన్నకేశవులు, దాదాపుగా 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

బాలక్రిష్ణ పద్మభూషన్ అందుకున్న సందర్భంగా క్రికెట్ టోర్న్ మెంట్

విశాలాంధ్ర-చిలమత్తూరు : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ పద్మభూషన్ అవార్డు అందుకున్న సంధర్భంగా చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ పరిధిలోని కనిశెట్టిపల్లి గ్రామంలో గురువారం మండల టీడిపి నాయాకుల ఆద్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్‌టోర్న్ మెంట్ ప్రారంభించారు. ఈ టోర్న్ మెంట్‌లో మొదటి బహుమతిగా రూ.30 వేలు రెండవ బహుతిగా రూ.20 వేలు అందజేస్తామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సంధర్భంగా కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతూ హిందూపురం నియోజక వర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలిచినందుకు అధేవిధంగా పద్మభూషన్ అవార్డు అందుకున్నందుకు గాను తమ తరుపునుండి ఈ టోర్న్ మెంట్ ప్రారంభించామని అన్నారు. క్రికెట్ ఆడడం ద్వారా మానసికోల్లాసం, పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మాజీ ఎంపిటీసి సూర్యనారాయణ, పందిపర్తి గంగాధర్, అరిటికాయ వెంకటేశ్, డీలర్ శ్రీనివాసులు, తధితరులు పాల్గోన్నారు.

జిల్లా యువజన కార్యదర్శిగా హీర్దే హాల్ మంజునాథ్

విశాలాంధ్ర-డీ.హిరేహాల్ :మండలం హిర్దే హాల్ గ్రామానికి చెందిన మంజునాథ్‌ను అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం కార్యదర్శిగా ఎన్నుకొన్న టువంటి వైయస్ఆర్‌సిపి అధ్యక్షులకు జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు శ్రీ అనంతవెంకటరామి రెడ్డికి రాయదుర్గం వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త శ్రీ మెట్టు గోవింద రెడ్డికి, యువనాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్న కు డి.హీరేహాళ్ మండలం కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి నాయొక్క హృదయపూర్వక దన్యవాదములు నాపై నమ్మకముంచి జిల్లా స్థానమునందు కల్పించినందుకు పార్టీ భాలోపేతానికి నావంతు కృషి చేస్తాను అని మంజునాథ్ ధన్యవాదాలు తెలిపారు.

సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నుంకేష్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరగొండ నుంకేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం నుంకేష్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ నాయకత్వం తనపై నమ్మకంగా బాధ్యతలు అప్పగించాలని వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ,రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన పద్దతిలో క్షయ నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-ఉరవకొండ: క్షయ వ్యాధిని నిర్ధారించడానికి రాకెట్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం వైద్యాధికారిణి పావని సివై టిబి స్కిన్ టెస్ట్ విధానంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గతంలో గళ్ళ పరీక్ష లేదా ఎక్స్ రే విధానంలో క్షయ వ్యాధిని నిర్ధారణ చేసేవారని కానీ ప్రస్తుతం సి వై టి బి స్కిన్ టెస్ట్ విధానంలో సూది మందును చర్మపు పొరలలో పంపి 48 గంటలలో వచ్చే వాపు లేదా దద్దుర్లను బట్టి క్షయ వ్యాధిని నిర్ధారించ వచ్చునని అన్నారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ క్షయ వ్యాధిగ్రస్తులు తీసువలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. సిహెచ్ఓ నాగరంగయ్య హెల్త్ సూపర్వైజర్ శేఖర్, కుల్లాయమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని హెచ్.సోదనపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి వెళ్లి అక్కడ పని చేస్తున్న వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చల్లటి తాగు నీరు కానీ మజ్జిగ కానీ ప్రభుత్వం నుంచి అందిస్తే ఎండ తీవ్రతకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌కి చెప్పి వారికీ అప్పటికప్పుడే ఓఆర్ఎస్ పాకెట్స్ ఇప్పించడం జరిగింది. అక్కడ ఉన్న ఉపాధి కూలీలు చాలా సంతోషం వ్యక్తం చేసారు. భవిష్యత్ లో కూడా మీకు ఎలాంటి ఇబ్బంది కలిగిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని వారికీ తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి: ఎన్టీయర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా గుంతకల్లు నియోజవర్గం గుత్తి పట్టణంలోని 17, 18వ వార్డులలో గురువారం వయోవృద్ధులకు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ ఎస్ యం భాషవీ మాజీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి మాజీ సర్పంచ్ సుంకన్న తెలుగు యువత నాయకులు సుధాకర్ నాయుడు బోర్వెల్ నాగరాజు మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ వాల్మీకి రాము శేఖర్ సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉచిత క్రీడా వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవీప్రసాద్, ఉమర్ మాట్లాడుతూ బాస్కెట్బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ(డీఎస్ఏ) సహకారంతో 30 రోజులపాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఉదయం 6:00నుండి 8:00వరకు, సాయంత్రం 4:30నుంచి 6:30వరకు ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని ఆసక్తి కలిగిన గ్రామీణ, పట్టణానికి చెందిన చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సివిల్ రైట్స్ డే కార్యక్రమం

విశాలాంధ్ర-గార్లదిన్నె: ఎస్సీ కాలనీలో మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ ప్రజల మధ్య మండల అధికారులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్లు సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రాములో ఎస్సీ కాలనీ ప్రజలు వారి సమస్యలు శ్మశాన వాటికకి దారి, కాలువల పరిశుభ్రత, కరెంటు సమస్యలు, పింఛన్లు మొదలైనవి మండల అధికారులకు తెలిపారు. ప్రజలు అడిగిన సమస్యలను రికార్డులో రాసుకొని పరిష్కారిస్తమన్నారు.

రాజధాని పునర్నిర్మాణపు పనులు చేపట్టడం అపూర్వ ఘట్టం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గురువారం అమరావతి పునర్నిర్మాణానిక ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అమరావతికి వస్తున్న సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. జగన్ అరాచక పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధి దాదాపు 20 యేండ్ల వెనక్కి వెళ్ళిందని తెలిపారు. జగన్ కక్షపూరిత, ద్వేషపూరిత, నియంతృత్వ ధోరణిని తట్టుకుని 1632 రోజుల సుదీర్ఘ పోరాటాన్ని అది కూడా శాంతియుతంగా చేయడమంటే మాటలు కాదు. ఒకరకంగా చెప్పాలంటే భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటం తర్వాత అంత గొప్పగా జరిగిన ఉద్యమం రాజధాని అమరావతి పరిరక్షణ ఉద్యమం. రాజధాని కోసం 28,587 మంది రైతులు 34,384 ఎకరాలను త్యాగం చేసారు. ఆ రాజధానిని కాపాడుకోడానికి చేసిన ఉద్యమంలో అమరావతి రైతులు, మహిళలు, రైతు కూలీలలో 270 మందికి పైగా ప్రాణత్యాగాలు చేసారు. వారి త్యాగ ఫలమే నేటి అమరావతి పునర్నిర్మాణం. ఇపుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో అమరావతి పునర్నిర్మాణం జరగడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంతోషంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అమరావతి పునర్నిర్మాణ సభకు ప్రజలు, రైతులు రాష్ట్ర నలుమూలల నుండి స్వచ్ఛదంగా తరలి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, సర్పంచి శ్రీనివాసులు, కురుబ కృష్ణమూర్తి, బాబుల్ రెడ్డి, సాయి ప్రసాద్, ప్రభంజన్ స్వామి, షమీ, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, అంజే నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల శ్రీధర్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ సేవలు అభినందనీ యమని తహసిల్దార్ మారుతి ప్రసాద్ గోరంట్ల సీఐ శేఖర్‌లుఅభినందించారు, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు ప్రపంచ మేడే దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పట్టణంలోని హమాలీ కార్మికులకు బట్టలు మరియు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక మేడే కార్యక్రమంలో భాగంగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడే గొప్పతనాన్ని కార్మికులు చేస్తున్న పని,త్యాగాలను కొనియాడారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఏ ఆపద వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని మండల అధికారులు కార్మిక సంఘం నాయకు లకు తెలిపారు. కార్మికులు లేనిదే మనం ప్రశాంతంగా ఉండలేమని ప్రతి ఒక్కరూ పని చేయడం వల్లే మనకు అన్ని విధాల ఇబ్బందులు లేకుండా ఉండగలగుతున్నామన్నారు. అనంతరం బట్టలు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, బాల కృష్ణ,నాగరాజు, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, జయరామ్,సర్పంచ్ సరోజ నాగే నాయక్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్,భాస్కర్ రెడ్డి,మహేంద్ర,నరేంద్ర రాయల్ ,హరితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఒడిసి రూరల్: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నోడల్ ఆఫీసర్ మురళి పేర్కొన్నారు. గురువారం ఇనగలూరు గ్రామంలో క్షయవ్యాధి వారితోపాటు సన్నిహితంగా ఉన్న వారికి వైద్య పరీక్షలను నిర్వహించి, టీబి డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష, అధ్వర్యములో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, రెండు వారములకు మించి దగ్గు, బరువు తగ్గడము,రాత్రిళ్ళు జ్వరము రావడము మొదలగు లక్షణములు కలిగినవారు వెంటనే పరీక్షలు చేయించుకొనవలెనని, అవసరమైన మందులు వాడాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ఏఎన్ఎం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందప్ప కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మరణించిన కొండప్ప గోవిందప్ప కుటుంబాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకిరి గంగాధర్, గోవిందప్ప కుటుంబాన్ని పరామర్శించటం జరిగింది. ఈ నేపథ్యంలో కన్వీనర్ రంగారెడ్డి రూ.10000 ఆర్థిక సహాయం అందజేసినారు. నాయకులు మళ్ళిరెడ్డి, విజయ్, బాబా ఫకృద్దీన్, ముజాపూర్, అంజి,నారాయణ ,స్వామి,వెంకటేష్‌తదితరులు పాల్గొన్నారు.

డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రేమ పెళ్లి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో ఓ దళిత ప్రేమజంటకు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఎం. ఆర్. హనుమంతు ఆధ్వర్యంలో గురువారం ప్రేమ పెళ్లి జరిగింది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే రాళ్లపల్లి గ్రామానికి చెందిన మాదిగ సురేష్, మాదిగ శిరీష లు పరస్పరం ప్రేమించుకుని గత ఐదు రోజుల క్రితం ఇంటి నుండి పారిపోయారు. అబ్బాయి తరఫు వారు దీనికి ఒప్పుకోకపోవడంతో ఇరువురు మేజర్ లు కావడంతో డి.హెచ్.పి.ఎస్ ను ఆశ్రయించారు. దీంతో ఎం.ఆర్.హనుమంతు ఆధ్వర్యంలో గురువారం మడకశిర పట్టణం లోని మిట్టబండ ఆంజనేయస్వామి సన్నిధిలో పెళ్లి జరిపించారు. ఈ సందర్భంగా భార్య భర్తలిద్దరు అన్యోన్యంగా జీవించాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తిమ్మప్ప ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల గౌరవ అధ్యక్షులు రఘునాథ్ బహుజన చైతన్య వేదిక నాయకులు రవి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బట్టలు, స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీ కార్మికుల నడుమ మండలంలోని మలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ అశ్వర్థ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేంద్ర కుమార్ సర్పంచ్ సరోజా నాగేనాయక్‌తో పాటు టిడిపి,జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడే దినోత్సవం రోజున అశ్వర్థ రెడ్డి జన్మదిన వేడుకలు రావడం ఎంతో అభినందనీయం అన్నారు. ఎంతో శ్రమటోర్చి పని చేస్తున్న కార్మికులను గుర్తించి వారికి బట్టలు స్వీట్లు పంపిణీ చేయడం కార్మికుల నడుమ జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

విధ్యుత్ సరఫరాలో అంత రాయం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని వానవోలు సబ్ స్టేషన్ పరిధిలోని 3 గ్రామ పంచాయతీ లకు నేడు శుక్రవారం 2 వ తేదీన విధ్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని (మండల విధ్యుత్ శాఖ అధికారి) ట్రాన్స్కో ఏఈ బాలకృష్ణ నాయక్ తెలిపారు, వానవోలు విధ్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తు కారణంగా వానవోలు, మల సముద్రం, గౌనువారిపల్లి పంచాయితీల పరిధి లోని అన్ని గ్రామాలకు ఉదయం 8గంటలనుండి సాయంత్రం 4గంటలవరకు విధ్యుత్ సరఫరానిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రధాని పర్యటనకు బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన ఆర్డీవో

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం నుంచి గురువారం అమరావతి పునర్నిర్మాణం కోసం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతికి విచ్చేస్తున్నందున పెనుకొండ మండల కేంద్రం నుంచి రెండు బస్సులలో అభిమానులు బయలుదేరుతున్న సందర్భంగా బస్సులకు జెండా ఊపి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజలు వెళుతున్న సందర్భంగా జండా ఊపి ప్రారంభించిన ఆర్టీవో ఆనంద్ కుమార్, ఆయనతో పాటుగా తాహసిల్దార్ శ్రీధర్, తెదేపానాయకులు శ్రీరామ్ యాదవ్, కన్వీనర్ సిద్దయ్య, శ్రీనివాసులు,మంజునాథ్ ,నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

అగళిలో ఉచిత కంటి వైద్యాశిబిరం

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్ డి టి కమ్యూనిటీ భవనంలో ఈనెల 4న ఆదివారం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తునట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రతి మూడు నెలలకోసారి కంటి వైద్యాశిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.శస్త్ర చికిత్స అవసరమున్నా వారిని బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్స లు చేయించి మళ్ళీ అగళి గ్రామానికి చేర్చడం జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్స కు వచ్చే వారు రెండు ఫోన్ నెంబర్ లు రెండు ఆధార్ కార్డు, రెండు రేషన్ కార్డు జెరాక్స్ లు రెండు పాస్ ఫొటో లు వెంట తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐటిఐ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో గొర్రెల పెంపక క్షేత్రం వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణపు పనులకు గురువారం రహదారులు భవనాల అధికారులు ఈ ఈ సంజీవప్ప, డి ఈ వెంకట్రాంరెడ్డి, జేఈ,వెంకటేశులు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రాయపరెడ్డి, సర్వేర్లు కలసి కళాశాల నిర్మాణపు అవసరమైన స్థల పరిశీలన చేశారు, నిర్మాణపు పనులకు నిధులు మంజూరైనట్లు త్వరగా పనులు పూర్తి చేయడానికి చేయవలసిన పనులు గురించి చర్చించారు. తెదేపా నాయకులు కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, త్రివేంద్ర, రమణమ్మ, చంద్రకాంతమ్మ, ప్రభంజన్, సోము, నంజుండ, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుద్దెబండ గ్రామంలో కాఫీ విత్ పబ్లిక్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దే బండ పంచాయితీ దుద్దే బండ గ్రామం నందు ఉదయం గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామం మొత్తం ప్రతి గడపగడపకు వెళ్లి "గుడ్ మార్నింగ్" అని ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ, నాడు జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, నేడు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరిచి, రాష్ట్రాన్ని దోచడమే తప్ప, ప్రజలకూ చేసింది ఏమి లేదు అని, ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని నమ్మించి మోసం చేసిందని, ఇలాంటి చేతకాని హామీలు ఇచ్చే చంద్రబాబుని నమ్మి మోసపోకండి అని ప్రతి ఒక్కరికి వివరిస్తున్న , శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్, చరణ్ రెడ్డి రాష్ట్ర వైసీపీ వాల్మీకి విభాగ సెల్ అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, నాయకులు సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నరసింహ, వైశాలి జయశంకర్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, కొండలరాయుడు, చెన్నకేశవులు, మహేశ్వర్ రెడ్డి,పెనుకొండ మండల ప్రజా ప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని మేకల చెరువు పంచాయతీలో చేస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో అంజనప్ప గురువారం పరిశీలించారు. అక్కడ కూలీలకు పనులపై అవగాహన కల్పించి అత్యధిక వేతన రేటు 307 రూపాయలు పొందే విధంగా తగు సూచనలు చేశారు. అలాగే ఉపాధి హామీ తరఫున రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వారికి వివరించారు.ప్రస్తుతం 14 రకాల పండ్ల తోటల పెంపకం, మల్బరీ సాగు, గడ్డి పెంపకం, పొలం గట్లపై టెంకాయ మరియు టేకు చెట్ల పెంపకం, రైతు పొలంలో ఫారం పాండు త్రవ్వకము వంటి అనేక కార్యక్రమాలు రైతులకు ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.అనంతరం ఎదురుదోన పంచాయతీ గ్రామ సచివాలయం తనిఖీ చేసి అక్కడ పారిశుద్ధ్య కార్యక్రమం పై ఐవీఆర్ఎస్ కి సంబంధించిన పలు సూచనలు పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మద్దనకుంట, కురుబరహళ్లి, గ్రామాలకు చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని కూలీలు కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఏపీవో శివన్న టెక్నికల్ అసిస్టెంట్ తిరుమల గౌడ్, రియల్ అసిస్టెంట్లు చిత్ర శేఖర్ జనార్ధన్, ఉపాధి కూలీలతో కలిసి కేక్ కట్ చేసి మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులు లేకపోతే ఎలాంటి పని చేయలేమని ప్రభుత్వం అన్ని రకాలుగా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉచిత సామూహిక వివాహ వేడుకల్లో రఘువీరా

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని పి.సీ.గిరి గ్రామంలో ప్రతి ఏటా ఉచిత సామూహిక వివాహాలు జరుగుతాయి. ఈ క్రమంలో బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త పుట్ట లక్ష్మమ్మ జయరామిరెడ్డి దంపతులు గురువారం, 25 నూతన జంటలకు ఉచితంగా తాళి నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కన్వీనర్ నాగరాజు, రొల్ల గౌడప్ప, సీనియర్ పాత్రికేయుడు షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో బసవ జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు, ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహా స్వాములు తదితరులు హాజరయ్యారు. ఉదయం 9గంటలకు గుంతకల్ రోడ్డు లోని ఎదురు బసవన్న గుడి వద్ద నుంచి ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహోత్సవములు పాల్తూరు కళ్ళు హెరాలేమఠం చెన్న వీర శివాచార్య స్వాములు బైక్ ర్యాలీ ప్రారంభించారు. బైక్ ర్యాలీ అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన బసవేశ్వరుని భారీ చిత్రపటాన్ని మహిళల కళశాలతో మేళ తాళాలు భాజా భజంత్రీలతో టవర్ క్లాక్, గవి మఠం మీదుగా వీరశైవ కళ్యాణమండపం వరకు ఊరేగించారు. అనంతరం వీరశైవ కళ్యాణమండపం నందు నిర్వహించిన సమావేశంలో పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన భారతీయులకు నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించిన అనంతరంగవిమఠం పీఠాధిపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని బసవ తత్వప్రవచనం చేశారు.. సమాజంలో కుల వ్యవస్థ , వర్ణ విభేదాల నిర్మూలన, లింగ వివక్షతను వ్యతిరేకించడం లాంటి అభ్యుదయ భావాలు కలిగిన బసవేశ్వరుడు లింగాయత్ ధర్మాన్ని స్థాపించడం ద్వారా విశ్వ గురువుగా ఎదిగాడని ఆయన ప్రవచనాలను పాటించడమే కాకుండా ప్రతి వీరశైవుడు వాటిని ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని వివరించారు.

మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభను జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవగుడి రంగయ్య అధ్యక్షతన మాదిగ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన అనంతపురంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్. రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నంది కొట్కూర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన సందర్భంగా వారిని అభినందిస్తూ సన్మానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎంఈఎఫ్ జాతీయ అధ్యక్షులు ఆచార్య చిలుమూరి శ్రీనివాస రావు, రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు హాజరవుతారని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగలకిచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అమలుకోసం ఆర్డినెన్స్ జారీ చేసినందుకు సీఎంకి, ఎన్డిఏ కూటమి పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రావు, జిల్లా గౌరవ సలహాదారులు ఎం. కంబగిరి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

సీనియర్ జర్నలిస్టు తలారి నాగరాజు కుటుంబానికి మిత్రుల చేయూత

విశాలాంధ్ర-రాప్తాడు: వివిధ దినపత్రికలు, జాతీయ ఛానళ్లలో పనిచేసి నాలుగు భాషల్లో ప్రావీణ్యం పొందిన రాప్తాడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తలారి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన భార్య చంద్రకళ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాజంలో ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన సీనియర్ జర్నలిస్టు తలారి నాగరాజు సతీమణి చంద్రకళ కుటుంబానికి పదవ తరగతి 1998 బ్యాచ్ మిత్రులు మహేష్, బెల్లం నాగప్ప, సురేష్, రవిశంకర్ రెడ్డి, ఆర్.సి.నాగరాజు, భూషణ, గంగాధర్, హరిప్రసాద్, ఎం.నాగరాజు, నాగమణి, రాములమ్మ తదితరులు గురువారం ఆయన కుటుంబానికి రూ.54వేలు ఆర్థిక సాయం అందజేసి తమ స్నేహాభావాన్ని చాటుకున్నారు.

ఎక్సైజ్ స్టేషన్, చెక్ పోస్టులు తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నాగమద్దయ్య డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రామ్ మోహన్ రెడ్డి గురువారం ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. నవోదయం కార్యక్రమం లో భాగంగా నాటు సారా ను పూర్తిగా అరికట్టాలని, సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచి కర్ణాటక నుంచి వచ్చే అక్రమ మద్యం అమ్మకాలను ను నిరోధించాలని ఉరవకొండ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న విడపనకల్లు ఎక్సైజ్ చెక్ పోస్టులను తనికి చేశారు. కర్ణాటక నుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని అక్రమ మద్యం రవాణా ను నిరోధించాలని చెక్ పోస్ట్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ లలో ఈఎస్టీఎఫ్ ఇన్స్పెక్టర్ జయనాథ రెడ్డి, ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ పోతులయ్య పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేసేది వైయస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డికి, అదేవిధంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి, యువ నాయకలు వై.ప్రణయ్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

పిహెచ్ఆర్‌సిలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డు ప్రధాన కూడలిలో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో పి హెచ్ ఆర్ సి నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర ఆదేశాల మేరకు గురువారం కార్మికుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి డిస్టిక్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ నారాయణస్వామి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, హెల్త్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, మహేష్, రవి, శివకోటి, శివ ప్రసాద్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.